## ఎండుతున్న పంటలకు నీటిని విడుదల చేయాలి



**శెనార్తి మీడియా, బెజ్జంకి**

మండల పరిధిలోని గుండారం గ్రామంలో నీటి ఎద్దడి ప్రభావంతో బావులు బోర్లు అడుగంటడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బిజెపి నాయకులు సాన వేణు అన్నారు. శనివారం రోజు రైతులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించారు అలాగే పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర దిగ్ర్భాంతికి గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పంట పొలాలను పరిశీలించి కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని నీటి విడుదల చేయడంతో బావులలో బోర్లలో నీరు చేరుతుందని అలాగే పంటలకు నీరు అందుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతులను దృష్టిలో పెట్టుకొని పంట పొలాలు ఎండకుండా కాలువ ద్వారా నీటిని విడుదల చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో రైతులు ఎల్కంటి శ్రీనివాస్ రెడ్డి, సూరం తిరుపతి, మరుపాక రమేష్, ఎలుక శ్రీశైలం, గాండ్ల బాలయ్య, గైనీ నర్సయ్య, వాసంపల్లి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన పడాల రాములు



**శెనార్తి మీడియా, దౌల్తాబాద్**

మండలంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దండు భూపాల్ తల్లి దండు లక్ష్మీ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అధైర్య పడొద్దని ధైర్యం కల్పించారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షులు బండారు లాలు ఎల్లారెడ్డి ,కనకా రెడ్డి ,లతా కృష్ణ చైతన్న, సత్యం ,ప్రవీణ్, సంపత్ రెడ్డి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు చెరువుల్లో నీరు నింపండి



**శెనార్తి మీడియా, మానకొండూరు**

పంటలు ఎండిపోకుండా గొలుసుకట్టు చెరువుల్లో నీరు నింపేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీటిపారుదశాఖ ఇంజినీర్లను ఆదేశించారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇరిగేషన్ ఇంజనీర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతగిరి, మిడ్ మానేరు నది నుంచి విడుదలయ్యే నీటితో ఇల్లంతకుంట, గన్నేరువరం,బెజ్జంకి మండలాల్లోని గొలుసుకట్టు చెరువులను నింపాలని, ఈ దిశగా సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పంటలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సంబంధిత అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, రోజువారీగా పర్యటనలు చేస్తూ కాలువల వద్ద పరిస్థితిని సమీక్షించాలన్నారు. అంతే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన దాచారం, బోటిమీదిపల్లె, పెద్దలింగాపూర్, రామోజీపేట గ్రామాల కాలువ పనులు చేపట్టేందుకు వీలుగా అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. అంచనాలు తయారవగానే నిధులు మంజూరు చేయిస్తానని ఆయన చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, నీటిపారుదశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ వేణుబాబు, డీఈ సీతారామరాజు, ఇల్లంతకుంట తహశీల్దార్ ఫారుఖ్ తోపాటు 10,11 ప్యాకేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**శెనార్తి మీడియా, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనృసింహస్వామి బ్రహోత్సవాల (జాతర) పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, మార్క నర్సయ్య, నేదునూరి ఎల్లయ్య, కాసర్ల సమ్మయ్య, రొడ్డ సాగర్, డైరెక్టర్లు గాజుల అంజయ్య, బి.శ్రీనివాస్, కె.లక్ష్మిరాజం, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాగుల అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలు

- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
- వేద హైస్కూల్ లో సైన్స్ ఫెయిన్ ప్రారంభం



**శెనార్తి మీడియా, మానకొండూరు**

నూతన ఆవిష్కరణలకు శాస్త్ర,వైజ్ఞానిక ప్రద ర్శనలు తోడ్పడతాయని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం మానకొండూర్ మండల కేం ద్రంలోని వేద హైస్కూల్ లో ఏర్పాటు చేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచవచ్చన్నారు.విద్యా ర్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణి తశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు సైన్స్ ఫెయిర్ లు పదును పెడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపుతోపాటు నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు.అన్ని విద్యాసంస్థల్లో సైన్స్ ఫెయిర్ లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పాఠశాల దశ నుంచి సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా విజ్ఞాన శాస్త్రం – సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టు మోడల్స్‌కు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు ఈ అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థు లను సిద్ధం చేయాలని ఆయన కోరారు. అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు తమ విద్యార్థులను వైజ్ఞానిక ప్రదర్శన లోని ఉప అంశాల వారీగా ప్రాజెక్టులను తయారు చేసే లా చూడాలన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకూడదని,చిన్నప్పుడే సాధించాలనుకునే లక్ష్యాలపై బీజం పడాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని,భవి ష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు.'రైతు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' పేరుతో రూపొందించిన పలు ప్రాజె క్టులను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభి నందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచే స్తున్న మహిళ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో వేద స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ నాయకులు సుదగోని లక్మినారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, మర్రి ఓదెలు యాదవ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, నాగిశెట్టి నాగయ్య, వాల అంజి త్ రావు, ఇర్ఫాన్, బండి మల్లేశం చలిగంటి సంపత్, ఏగోళపు శ్రీనివాస్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 981 కేసులు పరిష్కారం



**శనార్తి మీడియా, ములుగు**

ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి. కన్నయ్య లాల్ జా తీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా అ యన మాట్లాడుతూ రాజి మార్గమే రాజా మార్గం ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షి దారులు తమ కేసులను రాజి కుదు ర్చుకొని ప్రశాంత మై న జీవనాన్ని గడ పా లని అన్నారు.అలా గే లోక్ అదాలత్ తమ కేసులను రాజి చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అం తిమ తీర్పు అని తెలియజేశారు.ఈ లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేసి (967) మొత్తం పెండింగ్ కే సులను పరిష్కరిం చారు.ఇందులో ఎమ్. విఓపి కేసులు కాంపి న్సేషన్ రూ 8,00,00 0/-కాంపౌం డబుల్ క్రిమినల్ కే సులు (96 4) సివిల్ అలాగేప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు (14) బ్యాం కు రికవరీ రూ /- 5, 67,755 మొత్తం (9 81) కేసులను పరిష్క రించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి జె.సౌఖ్య,ఎ న్.రవీందర్ డిప్యూ టీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ములుగు న్యాయ వాదుల సం ఘం అధ్యక్షులు ఏం. వినయ్ కుమార్, న్యాయవాదుల సంఘం జెనరల్ సెక్రటరీ కె.సునీల్ కుమార్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయవాదులు వై. నర్సిరెడ్డి,ఏం మహేం దర్,కొండి రవీందర్, డి.సుధాకర్,బి.స్వా మిదాస్,ఆర్.రాజ్ కుమార్,మేకల మా నస,పోలీస్ అధికా రులు,కోర్ట్ కానిస్టేబు ల్స్ కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనే జర్స్ కాక్షిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**శెనార్తి మీడియా, బెజ్జంకి**

బెజ్జంకి క్రాసింగ్ లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట లెక్చరర్ సువర్ణదేవి,ఎం ఏవో మహతి లక్ష్మి,ట్రాన్సకో అదికారి స్వాతిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు సుజాత, సుజాత లు పాల్గొన్నారుఈ కార్యక్రమానికి గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి 4వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు

## రాజుపేట విజ్ఞాన విహారయాత్ర



**శనార్తి మీడియా, మంగపేట**

మంగపేట మండలం రాజుపేట జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలోని 240 మంది విద్యార్థు లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు బానో త్ బాలాజీ ఆ ధ్వ ర్యంలో విజ్ఞాన విహా రయాత్ర (ఎ క్స్పోజర్ &ఫీల్డ్ ట్రిప్) వెళ్లారు. విహారయాత్ర భాగం గా భద్రాద్రి కొత్త గూ డెం జిల్లా పినపాక మండలం చిక్కుడు గుంటలో ఉన్న భద్రా ద్రి థర్మల్ పవర్ స్టేషన్ సందర్శించి విద్యార్థు లకు టెక్నిక్ నూతన టెక్నాలజీ,పవర్ ప్రొ డక్షన్,గురించి వివ రించి ఆనందింప చే శారు.అదేవిధంగా కిన్నెరసాని జింకలను బోటింగ్ విద్యార్థుల చేత చేయించడం భద్రాచలంలోని భద్రా ద్రి రామయ్య దేవస్థా నం దర్శనం చేసు కొని,పర్ణశాలకు సందర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల కమిటీ చైర్ప ర్సన్ ఎర్రం సుమతి, ఉపాధ్యాయులు దా ట్ల పద్మ,అల్లం శ్రీని వాస్,చీపు రామా రావు,గుండారపు శ్రీనివాస్,భూక్య మహాదేవి,కొత్తపెల్లి పోషన్న,గడ్డం శ్రీ నివాస్,కారం గణే ష్,శనిగరపు జము న,పాయం వీరనారా యణ,వజ్జా సుజా త,రాసమల్ల సురేం దర్,కర్రీ సంపూర్ణమ్మ, సత్యవతి,సుశీల, తులసి,పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందడుగు



గజ్వేల్ లో...



**శెనార్తి మీడియా, మానకొండూర్,**

ఆధునిక మహిళలు పురుషులపై ఆధారపడ కుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నా రని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మానకొండూర్ మండలం పచ్చునూరు లో ఆ గ్రామ మహిళలతో నిర్వ హించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి అంశంలోనూ మహిళలు స్వతంత్రంగా, ఆత్మవి శ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు. అన్ని అంశాల్లోనూ మహిళలు సమానత్వం సాధించా లన్నారు. మహిళలు అడుగు పెట్టలేని రంగమంటూ ఏదీ లేదని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగానే కాకుండా సమర్థవంతంగా చేస్తూ తమ శక్తిని చాటుతున్నారని, రోదసిలో అంతరిక్ష పరిశోధ నలు చేస్తున్న సునీతా విలియమ్స్ ఇందుకు నిద ర్శనమని ఆయన పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియో జకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరంతరం తపిస్తుంటారని, పని చేసే ఎమ్మెల్యే ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. సేవా గుణం సత్యనారాయణ లోనే కాకుండా వారి సతీమణిలో కూడా ఉండటం సుగుణమని ఆయన పేర్కొన్నారు. సుడా పరిధి గతంలో కంటే మరింత విస్తరిం చిందని, దీంతో సుడా ద్వారా ఎక్కువ గ్రామాలకు సేవలందించే అవకాశం కలిగింద న్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు ముద్దసాని సులోచన శ్రీనివాస్ రెడ్డి, మండల తహశీల్దార్ రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు రొంటాల జమునా రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,తా ళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనుకం అశోక్, సీత నాగరాజు, నెలవేణి కుమార్, కనకం రాకేష్, దాసారపు స్వామి. ఎన్ రామస్వామి, సీత కనుకయ్య, ఎస్ మల్లయ్య, కోంండ్ర సురేష్ తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పచ్చునుర్ గ్రామ నాయకులు జమున లక్ష్మారెడ్డి లను శాసనస భ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

**ఏటూరునాగారంలో...**

ఏటూరునాగారం పోలీస్ స్టేషన్లో విధు లు నిర్వహిస్తున్న మ హిళా కానిస్టేబుల్ నాగలక్ష్మి కృష్ణవేణి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువ తో సన్మానం చేశారు. ములుగు జిల్లా మై నార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖజా పాషా మాట్లాడుతూ మ హిళలు నవభా రత నిర్మాణంలో ముం దుండాలని ఆకాశం లో సగమై పురుషు లతో సమానంగా ప్రభుత్వ ఉద్యోగుల లో కాంపిటేటివ్ ఎ గ్జామ్స్ లలో ఈ వెం ట్స్ లలో రాణించి ఉద్యోగాలు సాధించి పురుషుల తోపాటు 24 గంటలు అన్ని రంగాలలో సమానం గా విధులు నిర్వ హిస్తున్న టువంటి మహిళ సోదరి మ నులు అభినందనీ యులని వారు కొని యాడారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నా యకులు తుమ్మ మల్లారెడ్డి,కుమ్మరి చంద్రబాబు,గండేపల్లి నర్సయ్య,కాళ్ల రామ కృష్ణ,పండగ అనిల్, పాల్గొన్నారు.



ఏటూరునాగారంలో...

## సమాజంలో మార్పు మహిళలతోనే సాధ్యం : వంటేరు

**శెనార్తి మీడియా, గజ్వేల్:** సమాజంలో మార్పు మహిళలతోనే సాధ్యమని బీఆ ర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్ చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు . మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ మహిళా కౌన్సిలర్లు, బీఆ ర్ఎస్ మహిళా నాయకు లను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లా డారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుం బం, రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. సమాజం లో మార్పు తీసుకురావాలంటే మహిళా మూర్తుల పాత్ర అత్యంత కీలక మన్నారు.మహి ళలు అన్ని రంగాల్లో ముం దుకెళ్లాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు,. సమైక్య పాలనలో తాగడా నికి మంచినీళ్లు లేక మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లమీద ధర్నాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గోదావరి జలాలతో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన సురక్షితమైన నల్ల నీటిని అందించారని చెప్పారు. మహిళలు రోడ్ల మీదకి రాకుండా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.